

చొప్పదండి: పట్టణంలోని 14వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, నాయకులు



చొప్పదండి: పట్టణంలోని 13వ వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, బీఆర్ఎస్ నాయకులు

# ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- **చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం**



గంగాధర: మధురానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 20: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలు ప్రవేశపెట్టారని మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని చిట్యాలపల్లి, దేశాయిపేట గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు. అలాగే, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సుంకె రవిశంకర్ పని చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్, సర్పంచులు గుంట రవి, గుడిపాక సురేశ్, ఉప సర్పంచ్ సింగిరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఉస్కేమల్ల మధు, దుబ్బాక మల్లేశం, నాయకులు ఎన్నం మనోహర్, పిడుగు తిరుపతి, శ్రీకాంత్, సతీశ్, చంటి బాబు, సుద్దాల శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని 13, 14వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెన, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య ప్రచారం చేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ గుర్రం నందిరెడ్డి, రైతు సంఘం నాయకుడు గుర్రం హన్మంతరెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ జహీరొద్దీన్, మంద శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



గంగాధర: తాడిజెర్రిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

***గంగాధర మండలంలో..***

గంగాధర, నవంబర్ 20: మండలంలోని మధురానగర్, తాడిజెర్రి, వెంకటాయపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ సర్పంచులు వేముల లావణ్య-అంజి, రామిడి కనకమ్మ, ఉపసర్పంచులు వేముల శ్రీధర్, వాసాల కవిత-గంగాధర్, నాయకులు వొడ్నాల రాంరెడ్డి, రామిడి సురేందర్, ఎండీ అబ్బాస్, ఈర్ల మహిపాల్, మ్యాక కరుణాకర్, గంగాధర మోహన్, తూము తిరుపతి, గంగాధర వేణు, గంగాధర శ్రీకాంత్, తాళ్ల రవి, పొన్నం పరశురాములు, జలందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***మల్యాల మండలంలో..***

మల్యాల, నవంబర్ 20: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా, సీఎంగా కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గంగాధర: వెంకటాయపల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్యాల: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మల్యాల: కొండగట్టు కింద ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, నాయకులు

## ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో, అబ్జర్వర్లు

కలెక్టరేట్, నవంబర్ 20: ఓట్ల లెక్కింపు కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు సతీశ్ గణేశ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాలలో డిసెంబర్ 3న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం చేపడుతున్న ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు సతీశ్ గణేశ్ మాట్లాడుతూ, లెక్కింపు కేంద్రంలోకి ప్రవేశించడానికి సిబ్బందికి, రాజకీయ ప్రతినిధులకు వేర్వేరుగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా విధులు నిర్వహించే సిబ్బంది విధిగా ఫొటో గుర్తింపుకార్డులు అందజేయాలన్నారు. లెక్కింపు పూర్తయిన ఈవీఎంలను కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించి, క్రమసంఖ్య ప్రకారం భద్రపర్చాలని ఆదేశించారు. కళాశాలలో టాయ్‌లెట్లు, మంచినీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు మ్యాప్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సాధారణ పరిశీలకుడు డా.సీఆర్ ప్రసన్న, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి, చొప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, మహేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ శిబిరం పరిశీలన



శిక్షణ శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

గంగాధర, నవంబర్ 20: మండలంలోని మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఇక్కడ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మండల అధికారులు ఉన్నారు.

## చెక్‌పోస్ట్, మద్యం దుకాణాల తనిఖీ

చొప్పదండి, నవంబర్ 20: ఆర్నకొండ వద్ద అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు సందర్శించారు. రికార్డులను పరిశీలించి, వాహనాల తనిఖీ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి పట్టణంలోని మద్యం దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తాతాజీ, చెక్ పోస్ట్ పర్యవేక్షకుడు శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మక్క సాగుపై అవగాహన

ముకరంపుర, నవంబర్ 20: కరీంనగర్‌లోని వ్యవసాయ పరిశోధనా స్థానంలో సోమవారం యాసంగి మక్క సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా అఖిల భారత మక్క పరిశోధన కేంద్రం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త జీ మంజులత యాసంగిలో మక్క, ఇతర ఆరుతడి పంటల సాగు విధానాల గురించి రైతులకు వివరించారు. మక్క, ఇతర ఆరుతడి పంటల్లో రకాలు, ఎరువుల యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం, వ్యవసాయంలో సమాచార, సాంకేతిక సాధనాల వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతులకు మక్క విత్తనాలు పంపిణీ చేశారు. కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త విజయ భాస్కర్, శాస్త్రవేత్తలు మధుకర్ రావు, శ్రావణి, రాజేంద్రప్రసాద్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త మదన్ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.